మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

సోమవారం 5 ఆగస్టు 2024 పేజీలు 8

# జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ప్రవాహం

- నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 25 క్రస్ట్ గేట్లు తెరిచి 2,22,850 క్యూసెక్కుల నీటిని జూరాల ప్రాజెక్టుకు విడుదల చేశారు
- జూరాల ప్రాజెక్టుకు భారీగా వరదరావడంతో పరవాళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మ



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కృష్ణానది పరిధిలో ఎక్కువన వర్షాలు వరదలతో నది పరిధిలోని ప్రాజెక్టులకు వరద ప్రవాహము కొనసాగుతుంది జూరాల ప్రాజెక్టు జలకల సంతరించుకుంది ఎగువ ప్రాంతాలైన మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రంలో ఏకధాటిగా భారీ వర్షాలు కురుస్తుండడంతో భారీగా వరద పోటెత్తుతుంది వరద ఉధృతి రోజురోజుకు పెరుగుతూ వస్తుంది. జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టుకు ఎగువ నుంచి 2,60,000 క్యూసెక్కుల నీరు వస్తుందని అధికారులు తెలిపారు. అంతే మొత్తంలో దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు 34 గేట్లు తెరిచి 2,28,830 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 21,524 క్యూసెక్కుల నీటిని , క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 44 కుడి కాలువ ద్వారా 704 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 820 , సమాంతర కాలువల ద్వారా 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8,338 టీఎంసీల నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు ప్రాజెక్టు నుంచి 2,52,987 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# ప్రపంచస్థాయి పర్యాటక ప్రదేశాలు తెలంగాణలో ఎన్నో ఉన్నాయి

- వాటిని జాతీయ, అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం
- క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ప్రణాళికలు రూపొందిస్తాం
- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** టూరిజం స్టడీ టూర్ లో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేల బృందం సరళా సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ%ౌ% తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. తెలంగాణ ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉందని తెలిపారు. ఎన్నో అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ గడచిన పది సంవత్సరాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఉమ్మడి పాలమూరులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, పర్యాటకులను ఆకర్షించడం, పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యంలోకి తీసుకురావడం, మౌలిక వసతుల కల్పన, రహదారుల నిర్మాణం, తదితర అంశాలపై అధ్యాయనం చేస్తున్నామని వివరించారు. ఆసియా ఖండంలోనే రెండవదైన ఆటోమెటిక్ సైఫాన్ సిస్టం కలిగిన సరళా సాగర్ తో పాటు కోయిల్ సాగర్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా కురుమూర్తి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, వాకిటి శ్రీహరి, వంశీ కృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, మేఘారెడ్డి, అనిరుధ్ రెడ్డి, సీడబ్ల్యూసీ మెంబర్ చల్లా వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




# ఆలయాలలో పూజలు చేసిన ప్రముఖులు




**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఆదివారం రోజు అమావాస్య కావడంతో ఎంపీ రఘునందరావు, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ తదితరులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ ఈవో పూ రేందర్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకుడు దిండిగల్ ఆనంద్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారాలయంలో అభిషేకం అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు ఆలయాల విశిష్టతల గురించి అర్చకులు వారికి వివరించారు. **- అమ్మవారి ఆలయంలో చండీ హెూమాలు...** ఆదివారం రోజు అమావాస్య కావడంతో జోగులాంబ అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు చండీ హెూమంలో పాల్గొన్నారు. అడ్వాన్స్ గా బుకింగ్ చేసుకున్న భక్తులు 414 మంది చండీ హెూమం సందర్భంగా భక్తులు పాల్గొనడం జరిగిందని ఆలయ ఈవో సురేందర్ కుమార్ తెలిపారు. ఆదివారం అమావాస్య కావడంతో వేలాదిగా మంది భక్తులు అమ్మవారి స్వామి వారాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# బోనం ఎత్తి ఫత్తేపూర్ మైసమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకున్న - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

- కార్యకర్త మొక్కు చెల్లింపులో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట్ మండలంలోని ఫత్తేపూర్ మైసమ్మ తల్లి దేవాలయాన్ని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తాను ఎంఎల్ఏ గా గెలిస్తే అమ్మవారికి నూటొక్క టెంకాయలు, ఐదు యాటలు బలిచ్చి ,బోనంతో అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తానని మొక్కుకున్న చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ముంత నర్సింహులు మొక్కుబడి కార్యక్రమం సందర్భంగా ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి హాజరై బోనం ఎత్తుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్టే అని అమ్మవారి ఆశీర్వాదం తో కార్యకర్తల అభిమానంతో తాను ఎంఎల్ఏ గా గెలిచానని వేడుకున్నారు.ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని భక్తుల కోసం మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రయ్య డీసీసీ ఉపాధ్యక్షుడు రంగారావు జహీర్ అక్తర్ యువత జిల్లా అధ్యక్షుడు వాసు యాదవ్ యువత అద్యక్షుడు రాజశేఖర్ పోమాల లింగం శ్రీహరి కోట్ల రాజేష్ పుట్టి ఆంజనేయులు తులసి రాం నాయక్ మండల మహిళా అధ్యక్షురాలు మీనాక్షి జగన్ మోహన్ రెడ్డి తానెం రాజు మైనోద్దీన్ ,ఖాజా మైనోద్దీన్ అంబదాస్ నాయక్ కొల్లి నర్సింహులు వెంకటేష్ గౌడ్ బంక వెంకటయ్య బంక ఆంజనేయులు భూపాల్ రెడ్డి బక్క బాలయ్య అమ్మాపూర్ నర్సింహులు దేవని ఆనంద్ నీలకంఠ ఆశన్న పాల్గొన్నారు.

# శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 7 వ వార్డులో పీర్లగుట్ట దగ్గర శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామిని ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ..... వనపర్తి నియోజకవర్గంలో ఉండే ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులు వేసిన పంటలు మంచిగా పండాలని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని ఆ దేవుని వేడుకోవడం జరిగిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకాలు ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు. మిగతా పథకాలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అలాంటి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి అన్ని కులాల వారికి అన్ని మతాల వారికి బేధాభిప్రాయాలు లేకుండా సమానంగా చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ , ఇది మీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం , ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు అందిస్తాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నక్క రాములు, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, కౌన్సిలర్ జంపన్న, ఆలయ కమిటీ సభ్యులు వెంకటస్వామి, బాలస్వామి, కాలనీవాసులు అరవింద నాయక్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వచ్ఛదానం పచ్చదనం కార్యక్రమం విజయవంతం చేయాలి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర గ్రామములో నేడు ఉదయం 09.30 గం.లకు దేవరకద్ర మార్కెట్ యార్డు నుండి జడ్పీ.హెచ్.ఎస్.బాయ్స్ స్కూల్ వరకు ర్యాలీ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని .బాయ్స్ స్కూల్ ఆవరణలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ఉంటుంది. ఇట్టి కార్యక్రమమునకు దేవరకద్ర నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవనీయులు.జి మధుసూదన్ రెడ్డ. జిఎంఆర్ వస్తున్నారని కావున ఇట్టి కార్యక్రమమునకు ప్రజాప్రతినిధులు, గ్రామ పుర ప్రముఖులు, పాత్రికేయులు,మాజీ జడ్పీటీసీ,ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, స్థానిక నాయకులు, గ్రామ యువకులు యూత్ వార్డు కమిటీ మరియు మహిళ సంఘాల సభ్యులు,అంగన్వాడి టీచర్లు,ఆశావర్కర్లు,అన్ని శాఖల అధికారులు గ్రామ ప్రముఖులంతా కలసి. రావాలని తెలియజేస్తున్నామని గ్రామ పంచాయతీ ఈవో సీత నాయక్ తెలిపారు.

## జమ్ములమ్మను దర్శించుకున్న బండ్ల రాజశేఖర్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్ములమ్మ దేవతను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. అమావాస్యను పురస్కరించుకుని జమ్మిచెడు జమ్ములమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో పురేందర్ కుమార్, ఆలయ చైర్మన్ సతీష్ దంపతులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీ కురుమూర్తి కొండకు పోటెత్తిన భక్తజనంలి
## గోవింద నామస్మరణతో మారుమ్రోగిన కురుమతి గిరులు





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు పోటెత్తారు.ఆదివారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కాలినడకన స్వామివారి కొండకు భారీగా తరలివచ్చారు.ఆషాఢ మాసం ముగిసి శ్రావణం మాసం ప్రారంభమవుతున్న సందర్భంగా పల్లె జనులు శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చారు.జాతర మైదానం తో పాటు ప్రధాన మెట్లపై బారులు తీరి క్యూ లైన్‌లలో నిలుచుని స్వామివారిని దర్శించుకున్నారు.భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి.శ్రీ కురుమూర్తి కొండకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేల రాకతో భక్తులు కొంత ఇబ్బంది పడ్డారు.

## పోరాటాల వల్లే సమస్యలు సాధించబడుతాయి
### -ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యల పరిష్కారానికి సమిష్టి తత్వమే మార్గం
### -టి.ఎస్.యు.టి.ఎఫ్.జిల్లా కమిటి




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పోరాటాలే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాయని, ప్రజాస్వామ్య వ్యవస్థలో సమిష్టి తత్వమే విజయానికి మార్గమని,ఐక్య ఉద్యమాల వల్లే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ఆదువారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేష్, కె.రవికుమార్ లు మాట్లాడుతూ, గత 9 సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై అనేక పోరాటాలు,నిరసనల ఫలితంగా నేటి ప్రభుత్వంలో కొంత మేరకు పరిస్కారం రావడం సంతోషకర మని రాష్ట్ర ముఖ్యమంత్రి పాఠశాలలకు ఉచిత విద్యుత్,స్వచ్ఛ కార్మికులను నియామక ప్రకటనను స్వాగతిస్తున్నామని, ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ఠం చేయుటకు విద్యాశాఖలో డిప్యూటీ డిఇఓ, ఎం.యి.ఓ. పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బదిలీ అయిన ఎస్.జి.టీ.ఉపాధ్యాయులు త్వరగా రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. నర్శిములు,జిల్లా కోశాధికారి వి.భాస్కర్,రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శులు మన్యం, అజయ్, సుదర్శన్,కిష్ట్యా నాయక్ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర క్రీడ పాఠశాలలకు ఎంపికైన క్రీడాకారులు





**మక్తల్ మేజర్ న్యూస్ :** జూన్ 29న నారాయణపేట జిల్లా స్టేడియం గ్రౌండ్ లో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పాఠశాలల ఎంపికలలో మక్తల్ నియోజకవర్గం నుండి 15 మంది బాలబాలికలు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు ఎంపికై, జిల్లా సైక్లింగ్ ,ఏకల స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలం, అమ్రేష్, రమేష్ ఆధ్వర్యంలో 10 రోజులపాటు మెరుగైన శిక్షణ పొంది, జూలై 11, 12 తేదీలలో హైదరాబాద్ హకీంపేట క్రీడా పాటశాలలో జరిగిన, రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలలో పాల్గొని, 9 క్రీడాంశాలలో క్రీడా ప్రతిభను చాటి మక్తల్ నుండి 8 మంది బాలబాలికల రాష్ట్ర క్రీడా పాఠశాలలకు ఎంపికైనట్లు విశ్రాంత పిఈటి బి.గోపాలం తెలిపారు .రాష్ట్ర క్రీడా పాఠశాలలకు ఎంపికైన వీరందరూ ఈ నెల 8 నుండి 10 తేదీ లోపల ప్రవేశం పొందుతారని బి. గోపాలం తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మక్తల్ నుండి 8 మంది విద్యార్థులు క్రీడా పాఠశాలకు ఎంపిక కావడానికి కృషిచేసిన పిఈటిలు సి. అమ్రేష్, రమేష్ లను, విద్యార్థులను బి. గోపాలం అభినందించారు. క్రీడా పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను, పౌష్టిక ఆహారాన్ని ,క్రీడలలో క్రీడా మెలకువలను,మెరుగైన తర్ఫీదునిచ్చి జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు పంపుతారని, గత సంవత్సరం కూడా ఏడు మంది విద్యార్థులను క్రీడా పాఠశాలకు పంపడం జరిగిందని బి.గోపాలం ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## ఆగష్టు 8న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయండి

**- సిపిఐ యం.యల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యస్.కిరణ్**



**మక్తల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆగష్టు 8న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాలు విజయవంతం చేయాలని సిపిఐ యం. యల్.మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ కిరణ్ పిలుపు నిచ్చారు.పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో సిపిఐ యం.యల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ యం.యల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యస్ కిరణ్, సిపిఐ యం.యల్ మాస్ లైన్ పార్టీ నాయకులు కె వెంకటేష్, పి. డి. యస్. యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ... గత సంవత్సరం డిసెంబర్ లో ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు ఏడు నెలలు గడుస్తున్నా ఆరు గ్యారెంటీ లు అమలు చేయలేదు. గత జనవరి నెలలో ఆరు నెలల క్రితం ప్రజా పాలన దరఖాస్తులను ప్రజలు సమర్పించారు.పేదలందరికీ కొత్త ఆసరా పింఛన్లను 4000, వికలాంగులకు 6000 పెంచి ఇస్తామని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇండ్లు ఇండ్ల స్థలాలు వ్యవసాయ కూలీలకు, సంవత్సరానికి 12,000 జీవన భృతిని ఇస్తామని రైతు భరోసాని ఎకరానికి 15000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు అనేకమంది పేదలు ఇల్లు లేక సొంత స్థలాలు లేక గత 15 ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు చేస్తామన్న ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామన్న ప్రజాపాలనలో విస్తృతంగా దరఖాస్తులు తీసుకున్నారు వాటి ఊసే లేకుండా ఉంది ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నది నేటికీ రైతు భరోసా రైతులకు అందలేదు ఎకరానికి 15000 చొప్పున ఇస్తామని చెప్పిన వాగ్దానం నెరవేరలేదు ప్రభుత్వము 10 ఎకరాల వరకు రైతు భరోసా తక్షణమే అందించాలని. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు రేషన్ కార్డు ప్రాతిపదిక కాకుండా అన్ని అప్పులను రద్దుచేసి కొత్తవులను రైతులకు అందించాలన్నారు ప్రతి గ్రామంలో రైతులను ధరణి లో భూ సమస్యలు పరిష్కారం కాక నేటికీ సతమతమవుతున్నారు ధరణిని రద్దు చేస్తాం అన్న రేవంత్ రెడ్డి మాటలు ఏమయ్యా అని. నిరుద్యోగులందరికీ జీవన భృతి కల్పించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం వారికి ఇస్తామన్న 12000 పెన్షన్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు ఆగస్టు 8వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి ఆగస్టు 21న చలో హైదరాబాద్ లో జరిగే ఆందోళన కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు.ధర్నా అనంతరం డిమాండ్స్ తో కూడిన విజ్ఞాపన పత్రాన్ని స్థానిక తహసీల్దార్ కి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి డి యస్ యు జిల్లా నాయకులు శేఖర్, పార్టీ నాయకులు అశోక్, పవన్, గోవిందు, నరేష్, రవి ,అయ్యప్ప, హరి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రావణ మాసం ప్రారంభం

**ధరూర్ మేజర్ న్యూస్:** ఈ మాసంలో ప్రతి ఇల్లు ఆలయాన్ని తలపిస్తుంది. నెల రోజుల పాటు ఉదయం, సాయంత్రం భగవన్నామస్మరణతో మారు మోగుతాయి. శ్రావణంలో చేపట్టే ఎలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుందంటున్నారు పండితులు. అంత గొప్ప పవిత్రమాసం ప్రారంభమైంది. అంతేకాకుండా ఈ నెలలో ఎన్నో మంచి రోజులు, విశిష్ట పండుగలు రానున్నాయి. సనాతన ధర్మంలో (హిందూ) చంద్రమానం ప్రకారం మనకున్న పన్నెండు మాసాల్లో ఐదవది ఎంతో పవిత్రత కలిగినటువంటిది శ్రావణమాసం. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రావణ నక్షత్రంలో సంచరించడం వలన ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు వచ్చింది. వర్ష రుతువు ప్రారంభమవుతుంది. త్రిమూర్తుల్లో స్థితికారుడు దుష్ట శిక్షకుడు, శిష్ట రక్షకుడు అయిన మహావిష్ణువుకు ఆయన దేవేరి(భార్య) మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసంగా చెప్పుకుంటారు. వివిధ రకాల పూజలు, వ్రతాలు ఆచరించడం వల్ల విశేష ఫలితాలు ప్రసాదించే దివ్యమైన మాసంగా పెద్దలు చెబుతారు. మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రావణ నక్షత్రం కావడం, అటువంటి పేరుతో ఏర్పడిన శ్రావణమాసం మహావిష్ణువు పూజకు ఎంతో ఉత్కృష్టమైనది. ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి. శివారాధనకు ఎంతో విశిష్టత శ్రావణమాసం దక్షిణాయనంలో వచ్చే విశిష్టమైన మాసాల్లో శ్రావణమాసం ఒకటి. ఈ మాసం శివ పూజకు విశిష్టమైనది. ముఖ్యంగా భగవదారాధనలో శివ , కేశవ భేదం లేకుండా పూజించడానికి విశేషమైనది. ఈ నెలలో చేసే ఏ చిన్న దైవకార్యమైనా కొన్ని వేల రెట్లు శుభ ఫలితాన్నిస్తుందని ప్రతీతి. సోమవారాలు పగలంతా ఉపవాసం ఉండి రాత్రి వేళలో స్వామివారికి రుద్రాభిషేకాలు , బిల్వార్చనలు చేస్తే పాపాలు కడతేరుతాయని శాస్త్ర వచనం. సోమవారాల్లో శివుడి ప్రీత్యార్థం ఈ వ్రతాన్ని (ఉపవాసదీక్షను) చేయాలి. ఈ వ్రతంలో ఉపవాసం ఉండగలిగినవారు పూర్తిగా, అలా సాధ్యంకానీ పక్షంలో రాత్రి పూజ ముగిసిన అనంతరం ఆహారాన్ని భుజించవచ్చు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల అనేక శుభ ఫలితాలు కలుగుతాయి. వీటికి తోడు శ్రావణ శుక్ల పక్షంలో గల పదిహేను రోజులు ఎంతో విశేషమైన రోజులనీ ఒక్కోరోజు ఒక్కో దేవుడికి పూజలు చేయాలని వేద శాస్త్రులు చెబుతున్నాయి. ఈ మాసంలో భక్తితో ఆచరించే ప్రతి పూజకు తగిన ప్రతిఫలం ఉంటుందంటున్నారు పండితులు. **మంగళ గౌరీ వ్రతం :** శ్రావణ మాసంలో అన్ని మంగళవారల్లో చేసే వ్రతమే మంగళగౌరీ వ్రతం. దీన్ని శ్రావణ మంగళవార వ్రతం అనీ, మంగళగౌరీ నోము అని వివిధ రకాలుగా పిలుస్తుంటారు. ఈ వ్రతాన్ని గురించి నారధుడు సావిత్రికి, శ్రీకృష్ణుడు ద్రౌపదికి తెలిపినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ వ్రతాన్ని కొత్తగా పెళ్లి అయిన వారు ఆచరించాలి. వివాహమైన తర్వాత వచ్చే శ్రావణంలో ఈ వ్రతాన్ని చేయడం ప్రారంభించాలి. శ్రావణమాసంలో వచ్చే అన్ని మంగళవారాల్లో ఈ వ్రతం క్రమం తప్పకుండా చేయాలి. ఐదు సంవత్సరాల పాటు మంగళగౌరీ వ్రతాన్ని ఆచరించి ఉద్యాపన చేయాలి. దీంతో వారు నిండు సుమంగళిగా ఉండడమే కాకుండా వారి కుటుంబంలో సుఖశాంతులు, అష్ట ఐశ్వర్యాలు ఉంటాయి. **వరలక్ష్మీ వ్రతం :** శ్రావణమాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం ఈ వ్రతం చేయాలి. ఒకవేళ అప్పుడు వీలుకాకుంటే శ్రావణ మాసంలో మరొక శుక్రవారమైనా ఈ వ్రతం ఆచరించవచ్చు. పూజ మండపంలో నిండు కలశాన్ని ఏర్పాటు చేసుకుని దానికి వరలక్ష్మీ దేవి ముఖప్రతిమను అలంకరించి పూజ చేయాలి. తర్వాత తొమ్మిది ముడులతో తోరణాన్ని తయారుచేసి పూజ చేసిన అనంతరం ఈ శ్లోకాని పటించాలి. **శ్రవణ మాసంలోని విశిష్టతలు :** శుక్ల ద్వాదశి, దామోదర ద్వాదశి అని ఈ మాసంలో రెండు శుభ దినాలున్నాయి. శుక్ల పక్ష ఏకాదశి నాడు ఉపవాసం ఉండి మహావిష్ణునువును పూజించినట్లయితే మోక్షం లభిస్తుంది. **శుక్ల పక్ష పౌర్ణమి :** శ్రావణపౌర్ణమి, రాఖీ పౌర్ణమిగా జరుపుకునే ఈ రోజు సోదర, సోదరీ సంబంధానికి సూచికగా రక్షబంధనం జరుపుకుంటున్నాం. అంతే కాకుండా ఈ రోజున నూతన యజ్ఞోపవిత్రధారణ, వేదభ్యాసాన్ని ప్రారంభం చేస్తారు. కృష్ణపాడ్యమి, హయగ్రీవ జయంతి, కృష్ణపక్ష విదియ, రాఘవేంద్ర స్వామి ఆరాధన వంటి ముఖ్య రోజులు వచ్చేవి శ్రావణమాసంలోనే. కృష్ణాష్టమి, పొలాల అమావాస్య, గోవులను పూజించడం వంటివి సైతం ఈ నెలలో రావడం ప్రత్యేకత. ఎన్నో విశిష్టతలను సొంతం చేసుకున్న ఈ నెలలో చేయాల్సిన విధులు, పూజలు, వ్రతాలు, నియమాలు, తూచ తప్పకుండా ఆచరిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి.

## ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో ఆదివారం చౌడేశ్వరీ దేవీ జయంతి వేడుకలు తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పూజారి ప్రకాష్ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరణలు చేసి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి జయంతి విశిష్టతను పూజారి వివరించారు. గ్రామ ప్రజలు, భక్తులు అమ్మ వారికి దర్శించుకుని కాయకర్పూ రాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న మెగా రెడ్డి



**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** పెబ్బేర్ కేంద్రంలో తెలిసిన చౌడేశ్వరి దేవి జన్మదిన వేడుకల సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించారు. ఆ తర్వాత కార్యక్రమం దేవస్థానం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మెగా రెడ్డికి శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, మల్లేష్, రమణ, నరసింహ, దేవస్థాన కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## లింగమయ్య ఆలయానికి ప్లేట్ల వితరణ



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని కర్ని లింగమయ్య ఆలయంలో ప్రతి అమావాస్య సందర్భంగా అన్నదానం కోసం సుమారు 50 ప్లేట్లను కటికలి లింగప్ప వితరణ చేశారు. ఈ సందర్భంగా లింగప్పను అభినందిస్తూ... శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ భీమా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు అధ్యక్షుడు డీవీ చారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి తమ జీవితంలో తప్పకుండా స్నేహితులు ఉండాలని సూచించారు. అనంతరం అధ్యక్షుడు డీవీ చారి తన స్నేహితుడు ఎండీ రఫీఖ్ ను శాలువాతో సత్కరించగా...ఇతర లయన్స్ సభ్యులు రమేష్ రావు తన స్నేహితుడు ప్రభాత్ కుమార్ ను, లయన్ కర్ని స్వామి తన స్నేహితుడు ఎండీ గనీని, లయన్ చంద్రశేఖర్ తన స్నేహితుడు శ్రీధర్ కుమార్ ను, లయన్ కట్టా వెంకటేష్ తన స్నేహితుడు మందుల నరేందర్ ను, లయన్ అంబాదాస్ రావు తన స్నేహితుడు అబ్దుల్ రావుఫ్ ను, లయన్ సూగురు జైపాల్ రెడ్డి తన స్నేహితుడు అరవింద్ కుమార్ ను, లయన్ మామిళ్ల పృథ్వీరాజ్ తన స్నేహితుడు రవికుమార్ గౌడ్ ను, లయన్ అంజన్ ప్రసాద్ తన స్నేహితుడు అంబ్రేశ్ ను శాలువా కప్పి సత్కరించి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్ రెడ్డి, సభ్యులు శరణప్ప, తదితరులు పాల్గొన్నారు.

### మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



**మక్తల్ మేజర్ న్యూస్ :** యస్.సి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకోవడంతో... ఇప్పటికే దేశవ్యాప్తంగా సంబురాలు జరుగుతుండగా... మక్తల్ మున్సిపాలిటీ గార్లపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేసిన కృషిని అభినందిస్తూ...ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. సుప్రీం తీర్పు చారిత్రాత్మకమని... తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో రాజు, అంజి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్య విద్య పట్ల అవగాహన పెంచుకోవాలి

- ఎస్టి బాలుర హాస్టల్ కు తాగునీటి 25 లీటర్ల ప్లాస్టిక్ డబ్బాలు వితరణ
- యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్





**లింగాల, మేజర్ న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య విద్య పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా నివారించవచ్చునని యువజన కాంగ్రెస్ అచ్చంపేట నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ విద్యార్థులకు సూచించారు. ఆదివారం ప్రభుత్వ వైద్య అధికారులతో కలిసి లింగాలలోని గిరిజన బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగడానికి ప్లాస్టిక్ డబ్బాలు లేనందున ఇబ్బంది పడుకున్నట్లు విద్యార్థులు తెలిపారు.దాంతో ఆయన విద్యార్థులు తాగడానికి వీలు కలిగే 25 లీటర్ల వాటర్ ప్లాస్టిక్ డబ్బాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు పట్ల ఆసక్తి కలిగి రాణించవచ్చునని అన్నారు. విద్యార్థి దశ నుంచే మానవీయ విలువలను అలవర్చుకోవాలని సూచించారు. చిన్నతనం నుంచి విద్యార్థులు మానవీయ కోణంతో ఆలోచించినప్పుడే పురోగతి సాధించడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది అన్నారు. తాను పదవ తరగతి వరకు ఇదే హాస్టల్లో ఉంటూ చదువుకు న్నానని గుర్తు చేశారు. చదువుకోవాలని కోరిక బలంగా ఉన్నప్పుడు ఎంతటి ఉన్నత లక్ష్యానైనా సులభంగా సాధించవచ్చునని చదువుకు పేదరికం అడ్డు ఆటంకం కాదని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగ పర్చుకొని చదువులో రాణించాలని సూచించారు. నియోజకవర్గంలో విద్య, వైద్యభివృద్ధికి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో లింగాల ప్రభుత్వ వైద్యధికారులు డాక్టర్ శివ శంకర్, డాక్టర్ ప్రశాంత్, అంబటిపల్లి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

- ఇంటింటికి వెళ్లి పరిసరాలను పరిశీలించిన ప్రభుత్వ వైద్యధికారులు



**లింగాల, మేజర్ న్యూస్:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని లింగాల ప్రభుత్వ వైద్యధికారి డాక్టర్ శివ శంకర్ అన్నారు.ఆదివారం లింగాల లోని వివిధ కాలనీలలో లింగాల, అంబటిపల్లి ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అనిల్ కుమార్ లతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి పరిసరాలను పరిశీలించి కాలనీవాసులకు తగు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కున్నప్పుడే వ్యాధులు దూరమవు తాయని అన్నారు. ప్రస్తుత సీజన్లో సీజనల్ వ్యాధులు ప్రగులుతాయని కాబట్టి వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ గ్రామాలలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు పర్యటించి ప్రజలకు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు పాటించే సూచనలు సలహాలు ఇవ్వమని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు వివిధ రకాల వ్యాధులు వాటి లక్షణాలు అవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి గ్రామాల్లో ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు.దోమలు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో పెంటకుప్పలు లేకుండా చూడాలని, మురుకు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలలో పాత టైర్లు, పాత డబ్బాలు, కుండీలు, వాడిపడేసిన కొబ్బరి బొండాలులో నీరు నిల్వ ఉండి దోమలకు స్థావరాలుకు మారే ప్రమాదం ఉంది కనుక ఎప్పటికప్పుడు తొలగించాలని చెప్పారు. వివిధ వాడల్లో ఇంటింటికి తిరుగుతూ నీరు నిల్వ ఉండడం వలన దోమలు వృద్ది చెంది జ్వరాలు వస్తాయని వివరిస్తూ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, శివ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గుంటి పంచముఖి ఆంజనేయస్వామి కి అమావాస్య పూజలు



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామ సమీపంలో గల శ్రీ గుంటి పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం అమావాస్య సందర్భంగా ఉదయం 6 గంటలకు మూలవిరాట్ కు అభిషేకాలు తొమ్మిది గంటలకు గణపతి పూజ సుబ్రహ్మణ్యేశ్వర పూజలు 11 గంటలకు మహా అభిషేకం, అర్చన, నైవేద్యం, మహా మంగళహారతి ,మంత్రపుష్పం, తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి ధర్మపత్ని లక్ష్మి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్ శర్మ, నవీన్ శర్మ, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ రఘువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మం, గురుస్వామి నరేందర్, మాజీ సర్పంచ్ శారద ఆశన్న నాయుడు, మాజీ ఉప సర్పంచ్ పాపి రెడ్డి, డైరెక్టర్ శివ శంకర్ రెడ్డి, మొగిలి శ్రీనివాసులు గౌడ్, పి . శివకుమార్, బి కృష్ణయ్య, ఆంజనేయ స్వామి భక్త బృందం, వనపర్తి జిల్లా పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు రాష్ట్రాలకు ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకోవాలి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు రాష్ట్రాలకు ఇచ్చిన తీర్పును సమీక్షించి వెంటనే ఉపసంహరించుకోవాలని మాల ఉద్యోగులు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తన వైఖరిని మార్చుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి ఆర్టికల్ 341 కాపాడుకుంటామని వారు హెచ్చరించారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీలను అందరం సోదరులాగ ఉండి రాజ్యాంగాన్ని జనాభా ప్రాతిపదికన అధిక వాటా కోసం పోరాడుతామని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యుత్సాహం ప్రదర్శించి ఒక వర్గానికి అనుకూలతను ప్రకటించడం అప్రజాస్వామ్యమని ఆరోపించారు. అదేవిధంగా మాలల యొక్క అవసరం ముఖ్యమంత్రి కి లేదా అని వారు ప్రశ్నించారు. ఇకనైనా సమదృష్టితో చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగులు కంటే నిరంజనయ్య, మోజర్ల కృష్ణ, చెన్నకేశవులు, మూల ఆంజనేయులు, జెట్టి వెంకట్ స్వామి, జెట్టి రాంబాబు, కంటే చిన్న నిరంజనయ్య, బండారు శ్రీనివాసులు, శ్రీకాంత్, దాసరి కృష్ణ, నాగన్న, నాగేష్, పి శ్రీనివాసులు, జిల్లా జడ్జి సూపరిండెంట్ మోహన్ , కోర్టు ఉద్యోగులు ,రామకృష్ణ బాలు నవీన ,చందాపూర్ బాలస్వామి, విష్ణు, రామకృష్ణ, భాను, వీరికి మద్దతుగా రిటైర్డ్ ఐటిఐ ప్రిన్సిపాల్ ఆవుల కురుమూర్తి, మాజీ సర్పంచ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం.అందజేతా



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న జీకేఆర్ ఫౌండేషన్ కోన రాజశేఖర్. దేవరకద్ర మండలం చిన్న రాజమూర్ గ్రామపంచాయతీ లోని నాగన్న పల్లె లో నిరుపేద కుటుంబానికి చెందిన హరిజన్ యాదయ్య గారి తల్లి గారైన హరిజన్ బాలమణి . అనే మహిళ అనారోగ్య కారణంగా ఆరోగ్యం క్షీణించి మరణించడం జరిగింది. వీరు నిరుపేదలైన కారణంగా జి కె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ గారి దృష్టికి తీసుకురాగా వారు తక్షణమే స్పందించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జిఎంఆర్ గారు అనునిత్యం మన మధ్య ఉంటారని ఎలాంటి సమస్య అయినా అవలీలగా పరిష్కరించే ఎమ్మెల్యే గారు మనకు దొరకడం మన అదృష్టం కాబట్టి ఇలాంటి సమస్య ఉన్న మన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని మనోధైర్యాన్ని కల్పించి తక్షణమే మట్టి ఖర్చుల నిమిత్తము దేవరకద్ర గౌరవ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి గారి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ గారు? 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారు తెలిపారు ఈ కార్యక్రమంలో లక్ష్మారెడి, ఒన్నడి రాజు, రవీందర్ రెడ్డి.ఉప సర్పంచ్ మైబు.పసుపుల ఆంజనేయులు, చెన్నయ్య, వెంకటయ్య గారు, గద్మలి రాజేందర్ తునకల బాలయ్య హరిజన్ రాజన్న, మాజీ ఉపసర్పంచ్ ఆశన్న.రామచంద్రయ్య మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే పర్యటన....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేడు కల్వకుర్తి పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటిస్తున్నట్లు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు స్వచ్ఛదనం, పచ్చదనం అనే కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల ర్యాలీ, 11 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి, అనంతరం కెఎల్ఐ కాలువ నీటికి పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొంటారని పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ఘనంగా శ్రీ చైతన్య స్కూల్ లో ఫ్రెండ్ షిప్ డే వేడుకలు.



**అచ్చంపేట మేజర్ న్యూస్:** స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు అచ్చంపేట పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో ఫ్రెండ్ షిప్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ బాండ్ లను చేతులకు కట్టుకొని సంబరాలు, ఆనందోత్సవాలలో ఒకరు కొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీధర్-శ్రీవిద్య, ఏజీఎం భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**వనపర్తి రాజీవ్ చౌక్, మేజర్ న్యూస్ :** ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో ఘనంగా ఫ్రెండ్ షిప్ డే వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఒకరికి ఒకరు రక్షాబంధన్ కట్టి తమ స్నేహాన్ని చాటుకొని ప్రపంచంలో స్నేహబంధం అనేది గొప్పదని స్వీట్లు పంచుకున్నారు. జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ తరపున జిల్లా ప్రజలందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి, సలహాదారులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి, కోశాధికారి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు డి. రవిప్రసాద్, కే ఆంజనేయులు,కే హుస్సేన్, కార్యదర్శులు కే శేఖర్, సంతోష్ యాదవ్, బుద్ధారం రవి కుమార్ మరియు గంధం రవికుమార్, బాలరాజు ,సురేష్ ,బంకల రవీందర్, సుగుర్ రమేష్, మహమ్మద్ జియా తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఎంఈఓ ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ అర్బన్ ఎంఈఓ జైశ్రీని అవమానించిన మహబూబ్నగర్ రూరల్ ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ పై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సస్పెండ్ చెయ్యాలని గ్రాడ్యుయేట్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ భరత్, బంజారా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సంతోష్ రాథోడ్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి లేకుండకొత్తగా విధుల్లో చేరేందుకు ఆర్డర్ కూడా లేకుండా ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ నేరుగా వెళ్లి ఎంఈఓ కార్యాలయంలో మహబూబ్నగర్ అర్బన్ ఎంఈఓ సీట్లో కూర్చొని ఒక మహిళ ఎంఈఓ ను అవమానపరిచారని అన్నారు.జిల్లాలో వివిధ స్థాయిలో మహిళా అధికారులు ఉన్న ఈ సంఘటనపై స్పందించకపోవడం విచారకరం. లక్ష్మణ్ సింగ్ సి సి కుంట ఎంఈఓ గా ఉంటూ అనేక వివాదాలకు నిలువుగా ఉన్నారు. మహిళా అధికారిని పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ పై తక్షణమే డిఇఓ, కలెక్టర్, ఆర్ జె డి లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శోభన్ బాబు, జిల్లా నాయకులు శ్రీను, మొగిలి, శ్రావన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారులు వార్డుల్లో పర్యటించాలి...

**- పారిశుధ్య చర్యలు చేపట్టాలి. - ప్రజా సంఘుల డిమాండ్..**



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** సర్పంచుల పదవి కాలంలో పూర్తి స్థాయిలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో అభివృద్ధి చెందుతాయని భావించిన ప్రజలకు నిత్యం సమస్యలు ఎదురవడం శోచనీయమని ప్రజా సంఘుల నాయకులు అన్నారు. ఆదివారం సిపిఎమ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులతో కలిసి వీపనగండ్ల లోని దళిత. బిసి వార్డులను సందర్శించడం జరిగింది. వార్డుల్లో సిసి రోడ్లు ఉన్న సైడ్ కాల్వలు లేక మురుగునీరు సిసిరోడ్లపై పారుతూ రోడ్ల ప్రక్కన మురుగు నీరు నిల్వ ఉండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కెవిపిఎస్ మండల కార్యదర్శి డి. మురళి అన్నారు. కాలనీల్లో విద్యుత్ స్థంబాలు ఉన్న లైట్లను అమర్చక పోవడం మూలంగా రాత్రి సమయంలో విషసర్పల బారిన పడాలసిన దుస్థితి నెలకొందని కాలనీ వాసులు వాపోయినట్లు అయన తెలిపారు. వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికై మంత్రి జూపల్లి కృష్ణారావు.ఎంపిడిఒకు జిల్లా ఉన్నతధికారులకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విన్నవించానున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకుడు ఆశన్న. రైతు సంఘం నాయకుడు ఈశ్వర్. ఎస్ఎఫ్ఐ నాయకుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకానికి తగిన గుర్తింపు.....



**- గెలిచిన ఓడినా వెన్నంటే ఉండడంతోనే.... - కల్వరాల నరసింహ**

**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** సోషల్ మీడియా ద్వారా రాజకీయంగా పరిచయమైనా కల్వరాల నరసింహ వ్యవహార శైలిని గమనించి అతనిలో ఉన్న మంచి లక్షణాలకు ఎన్నికల్లో అప్పట్లో ఓడినా జూపల్లి కృష్ణారావు దగ్గర చేసుకొన్నారు. సోషల్ మీడియా ద్వారా అప్పట్లో జూపల్లి నియోజకవర్గంలో చేసిన పనులను తెలియపరుస్తూ 2023ఎన్నికల్లో మళ్ళీ జూపల్లి విజయం సాధించి మంత్రి అయ్యేందుకు నరసింహ సోషల్ మీడియా ద్వారా చేసిన నిజమైన ప్రచారం దోహదపడింది అని చెప్పడంలో అతిషోయక్తి లేదు. నరసింహ సోషల్ మీడియానే కాకుండా పాలు స్వచ్ఛంద కార్యక్రమాలను గుర్తించిన రాష్ట్రా ప్రభుత్వం ఆయనకు తగిన గుర్తింపు ఇవ్వడం పట్ల ప్రతి ఒక్కరు హర్షిస్తున్నారు. జిల్లా పర్యాటక అధికారిగా ఎంపిక.... తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ కల్వరాల నరసింహ కు నాగర్కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారిగా ఉత్తర్యులు జరిచేయడం జరిగింది. నరసింహ కు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక ఆఫీస్ కేటాయించి పర్యాటక అభివృద్ధిలో ఆయనను పలుపంచుకునేలా చేయడం జరిగింది. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కావడంతో పర్యాటకుల సౌకర్యం కోసం కృషి చేసే అవకాశం కల్పించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల వరకు ఆయన జిల్లా పర్యాటక శాఖ అధికారిగా కొనసాగనున్నట్లు ప్రభుత్వ ఉత్తర్యుల్లో పేర్కొనడం జరిగింది. మారుమూల మండలంతో పాటు మారుమూల గ్రామ యువకునికి ఈ అవకాశం రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్నేహితుని ఘనంగా సన్మానించిన తోటి స్నేహితులు



**- స్నేహితుల దినోత్సవం సందర్భంగా కలుసుకోవడం ఎంతో ఆనందం**

**- ప్రభుత్వ ఉద్యోగం నుండి రిటైర్డ్ అయిన స్నేహితుని కి ఘనంగా సన్మానం**

**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ 1982లో పదవ తరగతి చదివిన నాటి విద్యార్థులు, నేడు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో ,న్యాయవ్యవస్థలలో ,వివిధ శాఖలలో ,రైతుల సేవలలో ,అనేక రకాలుగా తమ యొక్క వృత్తి వారి వారి జీవితాలను కొనసాగిస్తున్న స్నేహితులు ఆదివారం రోజు స్నేహితుల దినోత్సవం సందర్భంగా అలంపూర్ లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పదవ తరగతి చదివిన స్నేహితులు కలిసి స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. 1982 లో పదవ తరగతిలో చదివి అనంతరం ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన వాల్తాటి నాగరాజు జూలై నెలలో ప్రభుత్వ హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా రిటైర్మెంట్ కావడం అట్టి రిటైర్మెంట్కు చాలామంది స్నేహితులు కలవకపోవడంతో ఆదివారం రోజు స్నేహితుల దినోత్సవం సందర్భంగా చదివిన పాఠశాలలోనే తోటి స్నేహితుడు వల్తాటి నాగరాజుకు హైదరాబాద్ మహబూబ్నగర్ వివిధ దూర ప్రాంతాలలో ఉన్న స్నేహితులు చదివిన పాఠశాలలో ఏర్పాటుచేసిన నాగరాజుకు స్నేహితులు పెద్ద ఎత్తున ఘనంగా సన్మానించారు. అలాగే చదివిన ప్రభుత్వ బాలుర పాఠశాలను చూసి ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలను చూసి కన్నీరు పెట్టుకున్నారు. చదివిన పాఠశాలను ఎలాగైనా తమవంతుగా కృషిచేసి ప్రస్తుతం చదువుబోయే విద్యార్థులకు కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆలోచన తో వీరు చర్చించుకోవడం జరిగింది. 1982లో పదవ తరగతి చదివిన ఈ విద్యార్థులు నేడు అనేక పదవులలో ఉండి సహాయ సహకారాలను మా పాఠశాలకు అందించాలని ఆలోచన చాలా మంచిదని అల్లంపూర్ ప్రజలు వారిని అభినందించారు. అలాగే తోటి స్నేహితుడు రిటైర్మెంట్ కావడంతో ఒక పక్క బాధ మరోపక్క సంతోషాన్ని ఆనంద భాష్పాలతో రిటైర్మెంట్ అయినా వల్తాటి నాగరాజుతో పాలుపంచుకున్నారు. ఏది ఏమైనా పాఠశాలకు మంచి సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేయడానికి ముందుకు వచ్చిన 1982 బ్యాచ్ విద్యార్థులను అల్లంపూర్ ప్రజలు ప్రత్యేకంగా అభినందించడం శోచనీయం.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 8 వ వార్డుకు చెందిన కళ్లెం సవరమ్మ ఆదివారం మృతి చెందింది.ఈ విషయాన్ని స్థానిక కౌన్సిలర్ విభూతి నారాయణ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి తెలుపగా , వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా రూ. 5వేలు ఆర్థిక సాయం పంపించారు. టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ , పోలికల బాలస్వామి, అశ్వ వెంకటేష్, సిరువాటి కృష్ణయ్య, విభూతి చిన్న వెంకటయ్య, విభూతి ఈశ్వర్, గోపాల్, విభూతి చంద్రయ్య, కడమంచి మాసయ్య, అందరు కలిసి కళ్లెం సవరమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఎమ్మెల్యే మేఘారెడ్డి పంపిన రూ.5వేలు ఆర్థిక సాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. - 11వ వార్డులో పట్టణంలోని 11 వ వార్డుకు చెందిన సభావాత్ నరసింహ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. స్థానిక కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా , వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా రూ. 5వేలు ఆర్థిక సాయం పంపించారు. టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, రమేష్ నాయక్ అందరు కలిసి సభావాత్ నరసింహ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఎమ్మెల్యే మేఘారెడ్డి పంపిన రూ.5వేలు ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీరామ కొండ

**- పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్సై శ్రీకాంత్**





**కోయిలకొండ మేజర్ న్యూస్ :** ఆదివారం అమావాస్య సందర్భంగా మండల కేంద్రం సమీపంలో ఉన్న స్వయంభు వెలసిన శ్రీరామ పాదాన్ని భక్తులు దర్శించుకోవడంతో భక్తులతో కిటకిటలాడింది . ఆదివారం తెల్లవారుజాము నుంచి భక్తులు కోనేరులో స్నానము ఆచరించి శ్రీరామ పాదాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపై వెలసిన వివిధ రకాల వనమూలికలను భక్తులు తమ వెంట తీసుకువెళ్లారు. శ్రీ రామ పాదాన్ని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరు తాయని భక్తుల ప్రగఢ విశ్వాసం. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై శ్రీకాంత్ పోలీస్ బందోవస్తు నిర్వహించారు.

## మేఘ రెడ్డి అభయ హస్తం ద్వారా ఆర్థిక సహాయం



**రేవల్లి మేజర్ న్యూస్ :** బండారయిపాకుల గ్రామనికి చెందిన మిద్దె హరిబాబు 34 సం అనారోగ్యం తో చనిపోవడం జరిగింది. అట్టి విషయం ఉమ్మడి మండల లా కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి సత్యశిలారెడ్డి కి గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలియజేయగా, ఆయన వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి కి చెప్పగానే వెంటనే స్పందించి మేఘ రెడ్డి అభయ హస్తం ద్వారా 5000 వేల రూపాయలను గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా హరిబాబు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి చేసి, మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండారయిపాకుల గ్రామ మాజీ సర్పంచులు దాసు బాలస్వామి,దుబ్బ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ అనురాధ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గ్రామ ప్రెసిడెంట్ .సుబ్బారెడ్డి, బిచమ్మ, రాజు, వెంకటయ్య, మిద్దె వీరాస్వామి, రాజపురం నరసింహ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మృతుని కుటుంబానికి చేయూతనందించిన మహా ఋషి ఫౌండేషన్



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలంలోని జగత్ పల్లి గ్రామానికి చెందిన తోకలి తిరుపతయ్య (48) డెంగ్యూ జ్వరంతో జులై 15 వ తేదీన మృతి చెందాడు. కుటుంబ యజమాని మరణించడంతో భార్య తోకలు చిట్టెమ్మ ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నందున ఈ విషయాన్ని తెలుసుకున్న మహా రుషి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు వారి పిల్లల చదువుల కొరకు రూ. 10వేల చెక్కు మృతుని భార్య చిట్టెమ్మకు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో కొంకల వెంకట నారాయణ, ఉమ్మల్ల రాములు ,కావలి బాలస్వామి, బోయ మురళి, ఎర్ర రవి, జగత్ పల్లి వాల్మీకి సంఘం నాయకులు జే బుచ్చన్న, ఎన్ వెంకటయ్య, ఎన్ గట్టయ్య, జె విష్ణు, జే తిరుపతయ్య, తోకలు వెంకటయ్య , నిరంజన్, చెన్నయ్య, కురుమయ్య, తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1994బి1995 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్ననాటి స్నేహితులు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో అందరూ కలిసి ఆనాటి స్నేహ బంధాన్ని, జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 30 సంవత్సరాల తర్వాత స్నేహితులను కలుసుకున్నందుకు చాలా ఆనందంగా ఉందని పరశురాములు అన్నారు. ఆనాటి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆ నాటి స్నేహితులు ప్రస్తుతం కొంతమంది ఉద్యోగస్తులుగా, కొద్ది మంది వ్యాపారస్తులుగా, వ్యవసాయంలో వివిధ రకాలుగా స్థిరపడడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరశురాములు, మీసేవ చారి, కర్ణాకర్ రెడ్డి, కొండల్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఎఈఈ ఉద్యోగానికి ఎంపికైన బత్తుల విజయ్ నాయకుల సన్మానం



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బత్తుల యాదయ్య సరోజల కుమారుడు బత్తుల విజయకుమార్ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగాల నియమాలల్లో ప్రతిభ కనబర్చాడు.బత్తుల విజయ్ పంచాయతీ రాజ్ విభాగంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగం సాధించాడు. ఉద్యోగం పొందిన విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు ఆదివారం యాదయ్య నివాసానికి వచ్చి నూతన ఎఈఈ ని శాలువ. పూలమాలతో సన్మానించడం జరిగింది. సన్మాన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పుట్టాగంగిరెడ్డి. వంగూరు నరసింహారెడ్డి. సినీయర్ కాంగ్రెస్ నాయకులు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి. ఏల్ఐసి నరేందర్ రెడ్డి. యువజన కాంగ్రెస్ నాయకులు మునిగొండ గోపీ. కావలిమహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బింగిదొడ్డి చెరువు నింపి వెంటనే సాగునీరు అందించాలి

### - అఖిలపక్ష కమిటీ డిమాండ్





**ఐజ.మేజర్ న్యూస్ :** ఆదివారం ఐజ మండల కేంద్రంలోని అఖిలపక్ష కమిటీ కార్యాలయంలో జరిగిన సర్వసభ సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడుతూ బింగిదొడ్డి చెరువును నింపి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రతి సంవత్సరం నిండేదని ఆ చెరువుకు వచ్చే వర్షాధార వాగులు రిజర్వాయర్ వల్ల మూసుకుపోయాయని పైన తాటికుంట రిజర్వాయర్, ముచ్చో నిపల్లి, నాగార్ దొడ్డి ఉన్నప్పటికీ బింగి దొడ్డి చెరువు ఎండిపోవడం దారుణమని దీనిని నింపడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. ఐజకు వెంటనే డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని గత అనేక సంవత్సరాలుగా ఐజకు డిగ్రీ కళాశాల కావాలని కోరుతున్నా నెరవేరటం లేదని దీంతో ముఖ్యంగా ఆడపిల్లలు చదువు కు దూరము అవుతున్నారని, స్థలం ఉన్న శాంక్షన్ కాకపోవడం వల్ల డిగ్రీ కళాశాల ఆగిపోయిందని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేసింది.అయిజను రెవిన్యూ డివిజన్ ప్రకటించాలని ఐజ అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. ఐజ మండలంలో ప్రధాన రోడ్లు పులికల్, నాగులదిన్నె బ్రిడ్జి, మంత్రాలయం, రోడ్డు గత అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉంది. పనులు నత్తనడకన నడుస్తున్నాయి. గత ప్రభుత్వ%శీ%లో నిర్లక్ష్యానికి గురియంది ఈ ప్రభుత్వమైన సరిచేయాలని ఎన్నికల్లో ఈ రోడ్డు పూర్తి చేయనిదే ఈ వైపు రామని ప్రకటించిన ప్రజాప్రతినిధులు ఇకనైనా చొరవ తీసుకోవాలని పాలక పక్షం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం కోరింది. ఐజ మండలం విద్యలో వెనుకబడి ఉందని ప్రభుత్వ సంస్థలు తగినన్ని%యి% లేవని గురుకుల పాఠశాల వచ్చిన ఇక్కడ నుండి తరలిపోయిందని అయిజ పెద్ద మండలం ప్రభుత్వాలు విద్యపై శ్రద్ధ వహించాలని కోరింది.

## ట్రాఫిక్ ను నియంత్రించిన అల్లంపూర్ ఎస్ఐ



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తి పీఠాలు ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో ఆదివారం రోజు అమావాస్య కావడంతో భక్తులు వేలాదిమంది అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. గాంధీ విగ్రహం నుండి ఆలయాల వరకు వాహనాలు ట్రాఫిక్ భక్తులకు ఇబ్బందులు కలిగి నిలిచిపోవడంతో కాలినడకన వచ్చే భక్తులు చాలా ఇబ్బంది పడడంతో స్పందించిన అల్లంపూర్ ఎస్ఐ ఏ నాగరాజు తన సిబ్బందితో చాకచాక్యంగా నిలిచిపోయిన ట్రాఫిక్ ను ముందుకు పంపించే విధంగా కృషిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అమ్మవారి స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ట్రాఫిక్ ను నియంత్రించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్ల పార్కింగ్ లో అక్కడ ఏర్పాటు చేసి వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు కళాశాల ముందు ప్రైవేటు ఆటోలను అక్కడ ఏర్పాటు చేసి కళాశాల నుండి ఆటోలో భక్తులు ఆలయాలకు వెళ్లే విధంగా కృషి చేయడంతో భక్తులు అలంపూర్ ఎస్సై ఏ నాగరాజును సిబ్బందిని అభినందించారు. ఒకేసారి ఆదివారం అమావాస్య కావడంతో ఊహించని విధంగా ఆలయాలకు వేలాది మంది భక్తులు తరలిరావడం అలాగే ద్విచక్ర వాహనాలు కార్లు వేలాదిగా రావడంతో అటు ఆలయ అధికారులకు వాహనాల ట్రాఫిక్ అంతరాయంపై ఎస్ ఐ ఏ నాగరాజు వారితో మాట్లాడుతూ ట్రాఫిక్ ను నియంత్రించి భక్తులకు ఇబ్బంది కలవకుండా అమ్మవారి స్వామివారి దర్శనం అయ్యేటట్లు అలంపూర్ ఎస్సై ఎంతో చాకచాకంగా భక్తులను ముందుకు నడిపించడంతో పలు ప్రశంశాలు భక్తుల నుండి ఎస్సై పొందడం జరిగింది.

## పేర్లు ఏవైనా పర్యావరణ లక్ష్యం నెరవేరాలి-నిధులు పక్కదారి పట్టకుండా జాగ్రత్త పడాలి.

### - బిజెపి లిగల్ సెల్ నాయకుడు రఘువీర్ యాదవ్



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** మాకే నంబర్ ఏక్ పేడ్ అమ్మ పేరు మీద ఒక మొక్క అని భారత ప్రధాని పిలుపునిచ్చిన,పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటూ పాత ప్రభుత్వాలు నినాదాలు ఇచ్చిన ఇప్పుడు స్వచ్ఛ ధనం-పచ్చదనం"" అని మన రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన అందరి లక్ష్యాలు ఒక్కటేపర్యావరణ పరిరక్షణ మాత్రమే. గతంలో మాదిరిగా చెట్ల పథకాలకు మాత్రమే కాకుండా అనేక ప్రభుత్వ పథకాల నిధులు పక్క దారులు పట్టి ప్రయోజనాలు అంతంత మాత్రంగా మిగిలే విధంగా కాకుండా ఈసారి చెట్ల పెంపకం పథకంలో రాష్ట్ర ప్రభుత్వం పలు జాగ్రత్తలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్ అధికారులకు సూచించారు నెటి నుండి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతున్న పచ్చదనం స్వచ్ఛతనం పథకంలో భాగంగా లోకాయపల్లి గోపాల స్వామి గుడి ప్రాంగణంలో దాదాపు 100 చెట్లను నాటిన గుడి కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఇందులో పాలుపంచుకున్న లోకపల్లి పల్లె ప్రకృతి వనం ఇంచార్జ్ మరియు వారి సభ్యులు కూలీలు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ భూగోళం ఉత్పాతానికి లోనై సరైన సమయంలో వర్షాలు రాకుండా ఉండడానికి కారణము చెట్లను పాటు చెట్లను పెంచడం పెంచకపోవడం ప్రధాన కారణమని ఈ సందర్భంగా భారత ప్రధాని పిలుపునకురాష్ట్ర ప్రభుత్వం భాగస్వాములు కావాలన్నారు మున్సిపాలిటీలో అనుమతులు ఇచ్చే ముందు ఇంటి ముందు చెట్టు పెరిగిన తర్వాత మాత్రమే పరిమిషన్ ఇవ్వాలన్నారు చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం అనుమతిస్తే ప్రతి ఇంట్లో ఒక చెట్టు ఉంటుంది కాబట్టి అందరూ దీనికి సహకరించాలన్నారు .ఈ కార్యక్రమంలోగోపాల స్వామి కమిటీ సభ్యులతోపాటు యాదవ మహాసభ పట్టణ అధ్యక్షులు శశికాంత్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ నాయకుడు గుడిసెల చిన్న యాదవ్ టిడిపి పట్టణ అధ్యక్షుడు తాసిల్దార్ కేశవులు యాదవ్ గారు, చంద్రకాంత్ యాదవ్ బాలగోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్, మహాసభ జిల్లా నాయకుడు శాసమోల బాలప్ప యాదవ్, సూర్యకాంత్ యాదవ్ సూర్యకాంత్ మున్సిపల్ వాటర్ కాంట్రాక్టర్ దేవప్ప తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం తో డబ్బులు లేక సాయిబాబు ఫైనాన్స్ బాధితుడు మరొకరు మృతి





**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగపూర్ గ్రామానికి చెందిన ఇట్యాల సాయిబాబు శెట్టి అనే వ్యక్తి సుమారు 20 సంవత్సరాలనుండి నాగర్ కర్నూల్ లో ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. అతను అందరికి నమ్మకం గా అదిక వడ్డీ ఇవ్వడం తో అందరికి అతనిపై బాగా నమ్మకం ఏర్పడింది. గాత ప్రభుత్వం అయంలో వచ్చిన పాలమూర్ రంగా రెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన ముంపు గ్రామం బండ రాయిపాకుల గ్రామానికి చెందిన మిద్దె హరిబాబు 34 సం అనే వ్యక్తి కూడా ముంపు పరిహారం లో డబ్బులు వచ్చినవి. హరిబాబు వాటిని ఖర్చు పెట్టకుండా అవసరానికి వస్తాయని సాయిబాబు ఫైనాన్స్ లో తనకు వచ్చిన 5 లక్షల రూపాయలను 2020 సంవత్సరంలో అక్కడ డిపాసిట్ చేసాడు. కాగా హరిబాబు కి గత రెండు సంవత్సరాలుగా కిడ్నీ ఫెయిల్యూర్ సంబంధిత వ్యాధి రావడం తో చాలా వరకు డబ్బులు అవసరం కాగా బయట అప్పు తెచ్చి వైద్యం చేయించు కుంటున్నాడు. కానీ వ్యాధి నయం కావడానికి చాలా డబ్బులు అవసరం ఉండటం తో సదరు ఫైనాన్స్ వ్యాపారి సాయిబాబు వద్దకు వెళ్లి తనకు రావలిసిన డబ్బులు అగడుగా అతను రేపు మావు అంటూ కాలం వెళ్లి బుచ్చు కుంటూ వచ్చాడు. ఇంతలోనే సాయిబాబు ఫైనాన్స్ కంపెనీ బోర్డు తపివేసి అందరికి కూచ్చు టోపీ పెట్టేయడం తో హరిబాబు వైద్యానికి డబ్బులు లేక శనివారం రాత్రి హైద్రాబాద్ లోని ఒక హాస్పిటల్ ఆరోగ్యం క్షినించి మృతి చెందిన్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు.సదరు ఫైనాన్స్ వ్యాపారి సాయిబాబు ని 15 రోజుల కింద అరెస్ట్ చేసి నాగర్కర్నూల్ పోలీస్ స్టేషన్ లో ఉంచారూ. పోలీసులు, ఇతర అధికారులు స్పందించి ఇప్పటికైనా సాయిబాబు ఫైనాన్స్ బాధితుల కు వారి డబ్బులు ఇప్పించి , మరెవరు కూడా ఆర్థిక అవసరం తో, అనారోగ్యం తో మరణించక ముందే న్యాయం చేయాలని బాధితులు, బండారయిపాకుల గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతు భీమకు నేడే లాస్ట్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అర్హులైన రైతులు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతు భీమ దరఖాస్తుల స్వీకరణ నేటితో ముగుస్తుండటంతో ఆయా గ్రామాల రైతులు రైతు పట్ట పాసుపుస్తకం , ఆధార్ కార్డు,నామీని ఆధార్ కార్డు,జీరాక్స్ కాఫీలతో పాటు రైతు బీమా దరఖాస్తు ఫామ్ తో రైతులు ఆయా గ్రామాలలో ఉన్న ఏఈఓ లకు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు భీమా రైతుకు ధీమా అని ఈ అవకాశాని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

## సీఎం సహాయనితో పేదలకు ఆర్థిక భరోసా.

### - రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం సహాయ నిధి ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామనికి చెందిన నేనవత్ తారసింగ్ నాయక్ పేరిట మంజూరైన రూ.16500 సీఎం సహాయనిధి చెక్కును ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.ఎంతోమంది నిరుపేదలకు సీఎం సహాయనిధి ద్వారా వారికి కావాల్సిన ఆరోగ్య రక్షణ లభిస్తుందన్నారు. యూసఫ్ పరిస్థితులలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న ఆసుపత్రి బిల్లుల ఆధారంగా పేదలకు సీఎం సహాయని ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్. తలకొండ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్ర శేఖర్ రెడ్డి. ఆమనగల్లు మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చాలిచీమల సతీష్. సుమన్ నాయక్. గురువయ్య, మెండే శ్రీనుయాదవ్. బర్కం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### బంజారాల ఆధ్వర్యంలో ఈనెల 17న సితల భవాని పండగ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో ఈనెల 17న శనివారం నాడు సీతల భవాని పండగ నిర్వహించినట్లు బంజారా ఉద్యోగస్తులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17న గుట్టలలో గోధుమలను నానబెట్టి ఆగస్టు 25న మొలకల బుట్టలతో భారీ ఎత్తున బంజారా సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ ర్యాలీకి గిరిజన సేవా సంఘం మరియు గిరిజన ఉద్యోగ సంఘం మరియు బంజారా పెద్దలు, రాజకీయ నాయకులు, యువకులు, అందరూ పాల్గొనాలని బంజారా ఉద్యోగుల సంఘం నేతలు కోరారు.

## శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం ను పర్యాటక కేంద్రంగా మారుస్తాం - మంత్రి జూపల్లి కృష్ణారావు






**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని టూరిజం అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి జాతర మైదానంలో విలేకరులతో మాట్లాడుతూ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు పరిశీలిస్తున్నట్లు వారు తెలిపారు.శ్రీ కురుమూర్తి స్వామి ఆశీస్సులతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తున్నామన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని వారు తెలిపారు.అంతకుముందు పర్యాటక కేంద్ర పర్యటనలో భాగంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే జి .మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏఐసీసీ సభ్యులు చల్లా వంశీ చందర్ రెడ్డి ,సంపత్ కుమార్ తోపాటు ఉమ్మడి జిల్లా కు చెందిన ఎమ్మెల్యేలు శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలో భాగంగా కొండపైకి చేరుకోగానే దేవస్థానం అధికారులతో పాటు అర్చకులు బాజా భజంత్రీలు నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు ఎమ్మెల్యేలకు శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలను అందించారు.ఈ ఎమ్మెల్యేల బృందంలో వీర్లపల్లి శంకర్ (షాద్ నగర్), అనిరుద్ రెడ్డి (జడ్చర్ల), కూచుకుల్ల రాజేష్ రెడ్డి (నాగర్ కర్నూల్) ,కసిరెడ్డి నారాయణరెడ్డి( కల్వకుర్తి), వంశీకృష్ణ( అచ్చంపేట), వాకిటి శ్రీహరి (మక్తల్ ), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), మెగా రెడ్డి (వనపర్తి ),గద్వాల మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య లు ఉన్నారు. అంతకుముందు మంత్రి జూపల్లి కృష్ణారావును డిప్యూటీ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ స్వాగతం పలికారు.ఎస్పీ జానకి నాయక్ బందోబస్తును పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ అంతర్జాతీయ పర్యటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం

### - ప్రాజెక్టుల అభివృద్ధి కొరకు మూడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తాం

### - కోయిల్ సాగర్ జలాశయాన్ని సందర్శించిన మంత్రి జూపల్లి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేల బృందం





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లాలోని ఉన్నటువంటి సరళ సాగర్. కోయిల్ సాగర్. ఇతర ప్రాజెక్టులను జాతీయ అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తామని. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టులు అభివృద్ధికి నోచుకోలేదని. పర్యాటక శాఖ మంత్రి ఎంపీ ఎమ్మెల్యేలు. అన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు. జూపల్లి కృష్ణారావు. ఎంపీ ఎమ్మెల్యే. జిఎంఆర్ జి మధుసూదన్ రెడ్డి. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.పర్యాటకులను ఆకర్షించడమే ధ్యేయంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తున్నాం. అని రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం అని. త్వరలోనే జిల్లాల పర్యటన చేసి.. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తాం అని వరు అన్నారు అదేవిధంగా.రూ. 3 కోట్లతో సరళా సాగర్, కోయిల్ సాగర్, కురుమూర్తి ఆలయ అభివృద్ధి. కొరకు నిధులు మంజూరు చేస్తామని గత ప్రభుత్వం పర్యాటక అభివృద్ధి చేస్తామని చెప్పినప్పటికీ .. కార్యరూపం దాల్చ లేదు. ప్రాజెక్టులు విషయంలో అభివృద్ధికి నోచుకోలేదని. సరైన మౌలిక వసతులు కల్పించకపోవడం, ప్రచారం లేక పర్యాటకులు అనుకున్న స్థాయిలో రావడం లేదు. కావున.ప్రాధాన్యతను బట్టి పర్యాటక ప్రాంతాల్లో ఉన్న కాటేజీల పునర్నిర్మాణం, వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తాం.పర్యాటక అభివృద్ధి, ప్రమోషన్ వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయి. అని కోయిల్ సాగర్ లో గెస్ట్ హౌస్, కాటేజీలను నిర్మిస్తాం. 2 స్పీడ్ బోట్స్, 2 మినీ బోట్స్ ను ఏర్పాటుకు కృషి. కృషిచేసి అన్ని ప్రాజెక్టులకు రూపకల్పన శ్రీకారం చూస్తామని పాలమూరు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేల బృందం. అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం మండలాల అధ్యక్షులు.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు కు వినతి

### - ఐఎఫ్టియు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు - దేవదానం, సాంబశివుడు



**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులు చాలి చాలని వేతనాలతో కడుదుర్భరమైన జీవితాలు జీవిస్తున్నారు రాష్ట్ర వ్యాపితంగా గ్రామాల్నిటిని పరిశుభ్రంగా ఉంచే పంచాయతీ కార్మికులకు ఆప్రీమ్ కోర్టు తిరుపు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26000/- ఇవ్వాలని, ఈఎస్ఐ. పిఎఫ్. పి ఆర్ సి. అమలు చేయాలనీ చాలా సార్లు తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గత తెరాస ప్రభుత్వం పరిపాలిస్తునపుడు ఇందిరా పార్కు దగ్గర రాష్ట్ర వ్యాపితంగా ఉన్న కార్మికులనూ తరలించి పెద్ద ఎత్తున్న ధర్నా చేస్తున్న క్రమంలో ఈ ధర్నాకు కాంగ్రెస్ పార్టీకి చెందిన అపుడున్న పార్లమెంట్ మెంబర్ ఎపుడూనా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ధర్నాకు మద్దతు ఇస్తూ మన ప్రభుత్వం వస్తే మీ సమస్యలన్నిటిని పరిష్కరించెవిధంగా ముందు ఉంటామని సీఎం. రేవంత్ రెడ్డి,సీతక్క, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ధర్నాలో పాల్గొని హామీ ఇవ్వడం జరిగిందాని ఆదివారం చిన్నచింత కుంట మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో నీ శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానమును సందర్శించడానికి వచ్చిన రాష్ట్ర మంత్రులు, జూపల్లి కృష్ణారావు దేవరకద్ర నియోజకవర్గ యం. ఎల్. ఏ .జి. మధుసూదన్ రెడ్డి గారికి తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్. మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు కుర్మన్న, శ్రీను,విను, రవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్..









**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు. టిఆర్ఎస్ నాయకులు జంగిలి ప్రసాద్. తల్లి మొగులమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ . ఉప్పల ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్. మొగులమ్మ కుటుంబానికి ఆదివారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. బాధిత కుటుంబానికి పార్టీ పరగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం రూ. 5 వేల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట మండల ఉప్పల ట్రస్ట్ సభ్యుడు పూరి రమేష్ . జంగిలి ప్రవీణ్, జంగిలి ప్రసాద్. ఆంధ్రయ్య .జోతయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో స్విమ్మింగ్ పూల్‌లో శవమై తేలిన యువకుడు

● ఫ్రెండ్షిప్ డే సందర్భంగా 12 మంది యువకులు ఫామ్ హౌస్‌లో బస ● యువకుని మృతిపై పలు అనుమానాలు



మృతి చెందిన సందీప్ రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(ఆగస్టు,4):ఓ ఫామ్ హౌస్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో యువకుడు శవమై తేలిన ఘటన కీసర మండల పరిధిలోని యాద్గార్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా కీసర సీఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. యాద్గార్ పల్లి గ్రామ పరిధిలోని ఓక్యా ఫామ్ హౌస్ లో శనివారం సాయంత్రం 12 మంది యువకులు ఫ్రెండ్షిప్ డే సందర్భంగా విందు చేసుకునేందుకు అక్కడకు వచ్చారు. రాత్రంతా విందు వినోదాల్లో పాల్గొన్నారు. వీరిలో రామిడి సందీప్ రెడ్డి (29),అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో స్విమ్మింగ్ పూల్ లో పడిపోయాడు. స్విమ్మింగ్ పూల్‌లో పడివున్న సందీప్ రెడ్డిని ఉదయాన్నే వాచ్ మెన్ చూసి ఫామ్ హౌస్ నిర్వాహకులకు తెలియజేశారు. వెంటనే స్విమ్మింగ్ పూల్ నుంచి మృతదేహాన్ని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సందీప్ రెడ్డి మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కీసర సీఐ వెంకటయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు... యాద్గార్పల్లి గ్రామంలో ఉన్న ఫామ్ హౌస్‌కు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఫామ్ హౌస్ నడుపుతున్నారని పేర్కొన్నారు. రాత్రి సమయంలో పబ్బులకు మించి వసతులు కల్పిస్తున్నారని, దీంతో నగర నలుమూలల నుంచి యువత ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. ఇట్టి ఫామ్ హౌస్‌లో మద్యంతో పాటు, స్నూకర్స్‌ను ఏర్పాటు చేసి యువతను ఆకర్షిస్తున్నారని తెలిపారు. దీంతో యువకులు మద్యానికి బానిసలై చెడిపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు అక్రమంగా నిర్వహిస్తున్న ఫామ్ హౌస్‌లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు పేర్కొంటున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సిఐ వెంకటయ్య

## ఎలివేటెడ్ కారిడార్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం..

రాష్ట్రరోడ్డు రవాణాశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్ట్ 4:ఉప్పల్- నారాపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం మేడిపల్లి సేజ్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి స్థానిక కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఫ్లై ఓవర్ పనులను పరిశీలించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఫ్లై ఓవర్ పనులలో జాప్యం కారణంగా ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని అన్నారు.త్వరలోనే కింది రోడ్డు రెండు నెలల్లో పనులను పూర్తి చేసి ఎలివేటెడ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తాలేని ప్రత్యేకాధికారి కృష్ణ రెడ్డి

● కార్యదర్శిలలో కొరవడిన జవాబుదారితనం ● ప్రత్యేకాధికారి కృష్ణ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి : హారత్ రెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 4) :ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచుల పదవీకాలం ముగిసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలన్న ఉద్దేశ్యంతో ప్రతి గ్రామానికి ప్రత్యేకాధికారులను నియమించింది. మేడ్చల్ మండలంలోని రావల్ కోల్ గ్రామానికి డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణ రెడ్డిని ప్రత్యేకాధికారిగా నియమించారని గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ జీవన్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామానికి నియమించిన ప్రత్యేకాధికారి కృష్ణ రెడ్డి చుట్టపు చూపుగా పదవీ భాద్యతలు తీసుకున్న అనంతరం ఇప్పటి వరకు గ్రామాన్ని సందర్శించిన దాఖలాలు లేవని బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మండల యూత్ అధ్యక్షుడు ఎర్రవల్లి హారత్ రెడ్డి ఆగ్రహం చేశారు. దీంతో కార్యదర్శిలో జవాబుదారితనం లోపించడమే కాకుండా గ్రామంలో పారిశుధ్యం సైతం క్షీణించిందన్నారు. ప్రజలకు అందాల్సిన మెరుగైన సేవలు కార్యదర్శుల ద్వారా అందకపోవడంతో గ్రామ ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. దీంతో పాటు కార్యదర్శి సమయపాలన పాటించకపోవడం, కొన్ని ధృవీకరణ పత్రాలకు సైతం మీనమేశాలు లెక్కించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు ఆయా శాఖల ద్వారా మేరుగైన సేవలు ప్రజలకు అందడం లేదని, కార్యదర్శి, ఇతర శాఖల వారు వారాంతపు సమావేశాలకు తప్ప విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రత్యేకాధికారి కృష్ణ రెడ్డిపై చర్యలు తీసుకుని గ్రామ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ని హారత్ రెడ్డి కోరారు.

## వృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ

● లోన్ ఇస్తామంటూ ఇంటికి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ● బంగారు గొలుసుతో పరారీ



వృద్ధురాలు సుక్కమ్మ

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 4) : లోన్ ఇస్తామంటూ ఇంటికి వచ్చిన గుర్తుతెలియని దుండగుడు 70 సంవత్సరాల వయసు గల వృద్ధురాలు సుక్కమ్మ మెడలో నుంచి గొలుసు లాక్కెళ్ళిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డబిల్ పూర్ గ్రామానికి చెందిన సుక్కమ్మ అనే వృద్ధురాలు ఇంటికి ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో లోన్ ఇస్తామని, మీ బ్యాంక్ అకౌంట్‌లో రూ.30వేలు పడిందని చెప్పి మాయమాటలు చెబుతూ ఇంట్లో ఎవరు లేరని గమనించి వృద్ధురాలి మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు గొలుసు లాక్కుని తను వచ్చిన ద్విచక్ర వాహనంపై పారిపోయాడని బాధితురాలు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

అథ్లెటిక్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ రాజశేఖర్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 04) : విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని మేడ్చల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం శామీర్పేట మండల తూముకుంట మున్సిపల్ పరిధిలోని తెలంగాణ క్రీడ పాఠశాలలో జావలింగ్ త్రో, 400 మీటర్ల,100 మీటర్ల క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాలలో ముందుకు సాగితే శారీరక, మానసిక వికాసానికి తోడ్పాటు అందిస్తుందన్నారు .క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఎదగటానికి ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయుల సూచనల మేరకు ఉత్తమ శిక్షణ పొందాలని తెలిపారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పాల్గొనే విధంగా ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలన్నారు. గత మూడు సంవత్సరముల నుంచి అంతర్జాతీయ క్రీడాకారుడు నీరజ్ చోప్రా జాతికి అందించినటువంటి ఒలంపిక్స్ గోల్డ్ మెడల్ పురస్కరించుకొని తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న జావలింగ్ త్రో రాష్ట్రస్థాయి పోటీలకు మేడ్చల్ జిల్లా నుంచి క్రీడాకారుల ఎంపికను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 7న హైదరాబాదులోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే మూడవ రాష్ట్రస్థాయి జావలింగ్ డే క్రీడా పోటీలకు మేడ్చల్ జిల్లా నుంచి 20 మంది క్రీడాకారులను ఎంపిక చేసామని, ఎంపికైన క్రీడాకారులు మేడ్చల్ జిల్లాకు మంచి పేరు, గుర్తింపు తీసుకురావాలని చెప్పారు. రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో బహుమతులు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, జాయింట్ సెక్రెటరీ దయాల్, శేఖర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ సురేందర్, తెలంగాణ క్రీడా పాఠశాల కోచ్ గోపాల్, వివిధ పాఠశాలల క్రీడాకారులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 04): ఆనాటి మధురస్మృతులుతో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా పూర్వపు విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. మూడు చింతలపల్లి మండలం ఉద్ధమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 - 2006 విద్య సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. మూడు చింతలపల్లి మండలం కేశవరం పరిధిలోని సంగీత్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వపు విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో సందడిగా గడిపారు. తమ చిన్ననాటి స్నేహితులు సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో పాటు స్కూల్ సమయాల్లో చేసిన అల్లరి చేష్టలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వపు విద్యార్థులు పలు ఆట పాటలతో ఆనందంగా గడిపారు. ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం పొందారు.

## వచ్చిన భక్తులకు అన్నదానం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ఆదివారము అమావాస్య రోజు శ్రీరామ కొండ క్షేత్రం పైకి శ్రీరామ పాదాన్ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సోదరుడు రవీందర్ రెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు. అదే విధంగా అంతకుముందు శ్రీరామ పాదాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా కోయిలకొండ గ్రామానికి చెందిన సిరాజ్ ద్దీన్ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస రెడ్డి, నాయకులు మల్లయ్య యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి ,నారాయణ గౌడ్, రాజు ,టీవీ కాజా, శ్యామ్ ,పూలి నరసింహులు, నా జి0, మోహిన్, మొగులా య్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా పేదల బతుకులు మారడంలేదు
## - శ్రీకాంత్ ముదిరాజ్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబుపేట మండల పరిధిలోని హాజిలాపూర్ అంగన్వాడీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది అని అక్కడ చదువుకునే విద్యార్థులు పేదవిద్యార్థులు అని శ్రీకాంత్ ముదిరాజ్ అన్నారు.విద్యుత్ సౌకర్యం కూడా లేదు అని కనీసం సౌకర్యాలు కూడా లేవని నూతన భవనం నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే తీగలపల్లి గ్రామంలోని ఎరుకల అక్కమ్మ గుడిసె స్థితిలావస్థలో ఉండడం గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆమె బాగోగుల గురించి తెలుసుకొని దైర్యం కలిగించాడు ప్రభుత్వం మారినా పేదల బతుకులు మారలేదని అక్కమ్మను ఉద్దేశించి మాట్లాడారు.ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని కోరుతూ వీలైనంత త్వరగా తీగలపల్లి ఎరుకల అక్కమ్మకు ఒక ఇల్లును నిర్మాణం చేసి న్యాయం చేయాలని న్యాయమైన డిమాండ్ చేసారు.తీగలపల్లి, యన్మంగండ్ల నవాబ్ పేట తదితర గ్రామాల్లో గత బీఆరెస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు వెంటనే లబ్ధి దారులను గుర్తించి అర్హులైన వారికి అందించానని కోరారు.

## అమావాస్య ప్రత్యేక పూజలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో అమావాస్య ప్రత్యేక పూజలు ఆదివారం రోజు నిర్వహించారు గోపాలపేట మండలం బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా స్వామివారికి పుష్పార్చన అలంకరణ పల్లకి సేవ నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు అదేవిధంగా మండల కేంద్రంలోని చంద్రగుండ మఠం లో శివునికి అభిషేకాలు అలంకరణ పూజా కార్యక్రమాలు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ పూజా కార్యక్రమాలకు పూజారులు పెద్ద మొత్తంలో భక్తులు పాల్గొన్నారు ఆదివారం అమావాస్య రావడం తో ప్రత్యేకత చోటు చేసుకున్నది.

## శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గంలోని శ్రీ శ్రీ వెంకటేశ్వర కురుమూర్తి స్వామిని ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఏఐసిసి జనరల్ సెక్రెటరీ వంశీ చందర్ రెడ్డి , జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, గద్వాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గద్వాల ఇన్చార్జి సరిత అందరు కలిసి శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ కలిసి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు ఎమ్మెల్యేలు ఒకరికి ఒకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# అంతా మా ఇష్టం.. అడిగేది ఎవరు..?

- ఇంటర్నెట్, మీసేవ కేంద్రాల లోలిఅధిక ధరలు వసూలు...
- ఆన్లైన్ సెంటర్లలో అడిగినంత ఇవ్వాల్సిందే....







**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సేవలు పారదర్శకంగా ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాలు, ఇంటర్నెట్ ఆన్లైన్ సేవలు దోపిడీకి నిలయాలుగా మారాయి. ప్రభుత్వ సంబంధిత వ్యవహారాలన్నింటినీ మీ సేవలకు, ప్రజల అవసరాల కోసం ఆన్లైన్ సెంటర్లలో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇంటర్నెట్ సేవలో... ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ధరలు అధికంగా పెంచి అందిన కాడికి దండుకుంటున్న వైనం...బ్యాంకుల వద్ద త్వరగా పనులు కావాలంటే అడిగినంత ఇస్తున్నామని చెప్తున్నా రైతులు..ప్రభుత్వ సేవలు పారదర్శకంగా ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాలు దోపిడీకి నిలయాలుగా మారాయి. ప్రభుత్వ సంబంధిత వ్యవహారాలన్నింటినీ మీ సేవలకు అప్పగించడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.. చెల్లించాల్సిన రుసుము కంటే అధికంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. అలాగే మీ సేవ కేంద్రాలకు వెళ్లిన ప్రజలకు సేవలు చేయకుండా వారిని గంటలు గంటలు మీసేవ చుట్టూ తిప్పుకుంటూ ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారు. ఇలా జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో అడిగే వారు లేకపోవడంతో అంతా మా మా ఇష్టం అడిగే వారు ఎవరు...? అన్ని నిర్వహకులు వ్యవహరిస్తున్నారు. అధిక వసూళ్లకు పాల్పడుతు ఆన్లైన్ బ్యాంకు సేవలు, మీ సేవలు సంబంధించిన పత్రాలకు దరఖాస్తు చేసుకునే సర్టిఫికెట్లను బట్టి ఒక్కొక్క దానికి ఒక్కొక్క రేటును ప్రభుత్వం నిర్ణయించింది. కానీ మీసేవ నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారు. క్యాస్ట్, ఇన్ కామ్, రెసిడెన్సి సర్టిఫికెట్లకు 45 ధరను చెల్లించవలసి ఉంటుంది . కానీ ఒక్కొక్క సర్టిఫికెట్ కు అదనంగా 10 నుడి 15 రూపాయలు కలిపి 60 రూపాయల వసూలు చేస్తున్నారు. అలాగే సర్టిఫికెట్ ఫారాన్ని కూడా రెండు రూపాయల దానిని ఐదు రూపాయలకు వసూలు చేస్తున్నారు. బ్యాంకు ఎదుట ఉన్న ఆన్లైన్ సెంటర్లలో.... అలాగే రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని ఆర్ ఓ ఆర్ 100 రూపాయలు పహాని 100 రూపాయలు ఈసీ కి 100 రూపాయలు పాన్ కార్డు కు రూ.500 కలర్ జిరాక్స్ 50 రూపాయలు బ్యాంకు దరఖాస్తు ఫారం రాస్తే 50 రూపాయలు... రెవిన్యూ స్టాంప్ కు 10 రూపాయలు ఇలా రకరకాల సేవలకు అధికంగా ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్యాంకు అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. జిల్లా అధికారులు మీసేవ ఇంటర్నెట్ కేంద్రాల పైన ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అధిక ధరలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి....

**మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్....**





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు, భారత జాగృతి జిల్లా నాయకుడు దారమోని గణేష్ జన్మదిన సందర్భంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది, ఈ కార్యక్రమానికి ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు, అనంతరం గణేష్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు కావాలని సూచించారు, రక్తదాన శిబిరంలో దాదాపు 51 మంది దాతలు రక్తాన్ని దానం చేశారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆమనగల్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, కల్వకుర్తి లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, బిఆర్ఎస్వి నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు, ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్,
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్,
పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456